# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 212 | వరంగల్ | బుధవారం, 13 మే 2026 | పేజీలు : 02



## జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్




**హైదరాబాద్, పాలకుర్తి వాణి :** రాష్ట్రంలో మొక్కజొన్న కొనుగోలు, వరి ధాన్యం సేకరణపై జిల్లా కలెక్టర్ తో సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హాజరైన మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ప్రభుత్వ పథకాల అమలులో అవినీతికి తావు ఉండకూడదు

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి




**పాలకుర్తి వాణి, లింగాలఘణపురం :** ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన వారు ప్రజల అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేయాలని ప్రజలలో గుర్తింపు వస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు తెలిపారు. లింగాల ఘనపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లింగాల ఘనపూర్ మండలానికి సంబందించిన 51మంది కల్యాణ లక్ష్మిషాదీ ముబారక్ లబ్ధిదారులకు 51లక్షల 05వేల 916రూపాయల విలువగల చెక్కులను మరియు 18మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 6లక్షల 84వేల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణి చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలులో అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజా ప్రతినిధులు, అధికారులు పని చేయాలని అన్నారు. కల్యాణ లక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్న రెండు నెలలో చెక్కులు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. గతంలో ఉన్న పాలకులు పనులు, పథకాలు, పదవులు అమ్ముకొని చిల్లర పనులతో నియోజకవర్గ పరువు తీసారని అన్నారు. కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితి ఉండదని ప్రభుత్వ పథకాల అమలులో అవినీతికి తావు లేదని స్పష్టం చేశారు. సంక్షేమ పథకాలను అర్హులైన పేద ప్రజల ఇంటికి చేర్చే బాధ్యత నాదని పేర్కొన్నారు. లింగాల ఘనపూర్ మండల కేంద్రంలో తెలంగాణ మాడల్ ఏర్పాటు కానుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో గోపీరామ్, తహసీల్దార్, ఎంపిడివో, మార్కెట్ వైస్ చైర్మన్ శివ కుమార్, వివిధ గ్రామాల సర్పంచులు, మండలం ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటం

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** నీట్ పరీక్ష రద్దుపై కేంద్ర ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. ఎక్స్ వేదికగా స్పందిస్తూ, ప్రశ్నాపత్రం లీక్ కారణంగా మొత్తం NEET UG 2026 పరీక్షనే రద్దు చేయాల్సి రావడం సిగ్గుచేటని పేర్కొన్నారు.రాత్రిపగలు కష్టపడి చదివిన వేలాది విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడిందని అన్నారు. 2024లో జరిగిన ఘటన నుంచి పాఠం నేర్చుకోకపోవడంతో మరోసారి లీకేజీ జరిగిందని విమర్శించారు. ప్రశ్నాపత్రం లీకేజీపై అత్యున్నత స్థాయి దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా వీలైనంత త్వరగా పరీక్షను మళ్లీ నిర్వహించాలని కోరారు. "నీట్ ప్రశ్నాపత్రం లీకై ఏకంగా పరీక్షనే రద్దు చేయాల్సిన దుస్థితి రావడం కేంద్ర ప్రభుత్వానికి సిగ్గుచేటు" కేటీఆర్ అన్నారు.


# WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



# మూడు జిల్లాలకు పల్లా ఇంచార్జీ

## సభ్యత్వ బాధ్యతలు అప్పగించిన అధినేత కేసీఆర్

**పాలకుర్తి వాణి, జనగామ :** బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అధ్యక్షతన ఎర్రవెల్లి నివాసంలో మంగళవారం జరిగిన బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శుల సమావేశంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ సభ్యత్వ నమోదు చేపట్టాలని నిర్ణయించిన పార్టీ, జిల్లాల వారీగా ఇంచార్జీల నియామకానికి శ్రీకారం చుట్టింది.ఈ క్రమంలో జనగామ, హనుమకొండ, వరంగల్ జిల్లాల సభ్యత్వ నమో దు కార్యక్రమ బాధ్యతలను జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కు అప్పగిం చారు. మూడు కీలక జిల్లాల బాధ్యతలను ఒకేసారి పల్లాకు అప్పగిం చడం ఆయనపై పార్టీ అధిష్ఠానం ఉంచిన విశ్వాసానికి నిదర్శనంగా భావిస్తున్నారు.జనగామ, హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో సభ్యత్వ నమోదు కార్య క్రమాన్ని పల్లా రాజేశ్వర్ రెడ్డి సమన్వయం చేయనున్నారు. మండల, మున్సిపల్ స్థాయిలో కమిటీల ఏర్పాటు, పార్టీ శ్రేణులతో సమీక్షలు,



గ్రామ స్థాయిలో నమోదు వేగవంతం చేసే చర్యలు చేపట్టనున్నారు. జనగామ జిల్లాకు చెందిన బాధ్యతలను పల్లాకు అప్పగించడం రాజకీ యంగా ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది. పార్టీ బలోపేతం, గ్రామ స్థాయి విస్తరణ, కేడర్ చైతన్యంపై దృష్టి సారిస్తూ పల్లా ప్రత్యేక కార్యా చరణతో ముందుకు సాగనున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

# దుర్గమ్మను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

**పాలకుర్తి వాణి, చిల్పూర్ :** జనగాం జిల్లా చిల్పూర్ మండలం దేశాయ్ తండా దుర్గమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్య మంత్రి డాక్టర్ రాజయ్య అమ్మ వారిని దర్శించుకున్నారు. వారి వెంట మాజీ ఎంపీటీసీ భూక్యా యాదగిరి, చిల్పూర్ మండల ఇంచార్జి మాలోతు రమేష్‌నాయక్,నూనవత్ జెపాల్స్,వెంకట్, మహేందర్, భూక్యా రవి తదితరులు పాల్గొన్నారు.





# దేవగిరి సునీల్ శర్మకు అర్చక పురస్కారం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** "తెలంగాణ శ్రీ అయ్యప్ప స్వామి సేవార్థి ఐక్యవేదిక"ద్వారా ప్రదానం చేస్తున్నటువంటి అయ్యప్ప దేవాలయ అర్చక పురస్కారాన్ని జనగాం జిల్లా పాలకుర్తి అయ్యప్ప దేవాలయ అర్చకులు బ్రహ్మశ్రీ దేవగిరి సునీల్ శర్మ కి అర్చక పురస్కారం లభించింది. ఈ సందర్భంగా మల్కాజ్ గిరి మేడ్చల్ జిల్లా బొల్లారం అయ్యప్ప దేవాలయ అర్చకులు బ్రహ్మశ్రీ ప్రశాంత్ కుమార్ నంబూద్రి కి ఈ.సి.ఐ.ఎల్. అయ్యప్ప దేవాలయం లో మన ఐక్యవేదిక సభ్యుల సమక్షంలో సునీల్ శర్మ కు పురస్కార ప్రధానం చేశారు.

# ఎంపీ వేం నరేందర్ రెడ్డికి ఘనంగా సన్మానం

**పాలకుర్తి వాణి, మహబూబాబాద్ :** రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన అనంతరం తొలిసారిగా సొంత జిల్లాకు మహబూబాబాద్ కు విచ్చేసిన ఎంపీ వేం నరేందర్ రెడ్డి కు నిర్వహించిన అభినందన సభలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ వేం నరేందర్ రెడ్డి ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. దేశ రాజధానిలో తెలంగాణ ప్రజల సమస్యలను సమర్థవంతంగా ప్రస్తావిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

## అంజన్నను దర్శించుకున్న ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో గల పురాతనమైన శ్రీ పాటిమీది ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు గంగు రఘు శర్మ ఆధ్వర్యంలో మన్యుసూక్త విధానేన



స్వామివారికి పంచామృతాభిషేకము సింధూర లేపనము, సహస్రనామార్చన, నీరాజన మంత్రపుష్పం నిర్వహించారు. అనంతరం మన్యు సూక్త హోమము నిర్వహించారు. టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ముఖ్య అర్చకులు దేవగిరి రమేష్ శర్మ, హనుమాన్ స్వాములు సంగ కృష్ణమూర్తి, ఆకుల నాగరాజు, కోల నారాయణ, నరహరి, సలేంద్ర సోమన్న, మేడారపు సుధాకర్, వార్డ్ సభ్యుడు కామారపు సునీల్, పన్నీరు సారంగపాణి, నంగునూరి మధు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యానికి నర్సుల సేవలు మరువలేనివి

**పాలకుర్తి వాణి, స్టేషన్ ఘన్ పూర్ :** స్టేషన్ ఘన్ పూర్ డివిజన్ కేంద్ర సామాజిక ఆరోగ్య కేంద్రంలో అంత ర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆదేశాల మేరకు ఉద్యమకారులు చింతకుంట్ల జగన్ మోహన్ రెడ్డి , పార్సి



రంగారావు, బీఆర్ఎస్ స్టేషన్ ఘన్‌పూర్ నియో జకవర్గ నాయకులు శీలం శ్యామ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో సేవ లందిస్తున్న నర్సులందరికీ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో నర్సులు పోషిస్తున్న పాత్ర ఎంతో గొప్పదని నాయకులు కొనియాడారు. రోగుల బాధలను తమవిగా భావించి రాత్రింబవళ్లు సేవలందిస్తూ సమాజానికి అండగా నిలుస్తున్న నర్సుల సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ నాయకులు బంగ్లా శ్రీను, జబ్బార్, రాజు, పావని, కవిత, ప్రవీణ్, హీరాసింగ్, సూపరిండెట్ సంధ్య, హెడ్ నర్సు విజయ రాణి, స్టాఫ్ నర్స్ నాగవేణి, రణతబాసిన్, సుజాత, ఆశాజ్యోతి, శ్రీలత పాల్గొన్నారు.

# కలెక్టర్ తో కల్నల్ బిక్షపతి భేటీ

**జనగామ, పాలకుర్తి వాణి** : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో రాష్ట్ర మాజీ సర్వీస్‌మెన్ ప్రెసిడెంట్ కల్నల్ బిక్షపతి, జనగాం జిల్లా ESM అసోసియేషన్ ప్రెసిడెంట్ రవీంద్రారెడ్డి సమావేశమయ్యారు. కలెక్టరేట్ లో



కలెక్టర్ ను సన్మానించి శాలువాతో సత్కరించారు. ఎగ్జిక్యూటివ్ సభ్యులు సార్జెంట్ సోమయ్య, కృష్ణా రెడ్డి, మాశెట్టి ప్రకాష్, ప్రభాకర్, వెంకన్న, కుమార్, యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341